# వ న మా లి

❋

లోగిలిలో దివ్వె ఉన్నది. మనిషి అలికిడి లేదు.

ఒకటికి రెండు పిలుపులకూ, పలికేవారు లేరు.

ఆలయంలో అర్చన, యింతకు ముందే ముగిసింది.

ప్రసాదమందుకొని, సేవింపులవారు మడి విడిచి వస్తున్నారు. వారిలో, వీరు లేరు.

లేక ఏమైనారు? తాము విజయం చేస్తున్నామని వర్తమానము అందిందే–మరి, దర్శనం అనుగ్రహించరాదను కున్నారా? ఆ మేరకు, తిరిగి కబురంపలేక పోయినారా? ఇంత దూరమూ రప్పించింది – ఇందుకా! మనము వెను దిరిగేమా!—

వచ్చిన దిద్దరు! ఒకడు పైకి గంగి గోవు. ఒకరు కాన వచ్చే గండుసింగం. సేలువువలెవాటు చేసుకున్న వీరగాథ!

సింగం ఉరుకూ – ఉద్రేకంతో మానంగా గర్జించి, మాటలు బుసకొట్టింది. ఆ కరుకుతనం కనువిందు చేసు కుంటూ, గంగిగోవు చదికిల పడ్డది.

పాలదుత్తతో వచ్చాడు చిన్నవాడు – ఆగంతుకుల వంక చూసినాడు. చూసీ – చూడనట్లు తన మానాన తాను లోపలికి పోతున్నాడు.

౨

“ఎవరది?” అన్నది సింగం – పంచ మీద పాదం

మోపి, వీరముద్ర వేసి, పిడికిలి పట్టుకు చిబుకం ఊని, నిలుచు నున్న ఆ గండు రౌతు వంక పరకాయించినాడు చిన్నవాడు.

"నేనే - చిన్నవాడ్ని!"

"ఎవరి చిన్నవాడివి?"

"చిరుతలు పట్టిన వారి..."

"పేరు?"

"ఇంకా తెచ్చుకోలేదు."

గంగిగోవు చిరునవ్వు నవ్వింది.

"అయ్యగారి ఆలకాపరివా?" అన్నది.

"అయ్యగారే - ఆలకాపరి, నేను పాలమేపరిని!"

"లోగిలిలో ఎవరూ ఉన్నట్టు లేదే?"

"లేరు. ఈ అన్నమయ్య, ఆకడ కొండ మలుపులో- తులసి తోటలో పూసలు తరిమెన పడుతూ కూర్చొని- నేటికి మూడు పొద్దులాయె!"

"ఈ అమ్మ—"

"కోడలిని చూడ మనసై దిగువకు పోయె!"

"ఆహా! వారి వియ్యాల వారి యింటి పేరు?"

"ఇంటి పేరూ లేదు; ఇల్లూ లేదూ-అదో శూన్యం!"

"అదేమి?"

"చేసుకున్న పుణ్యం! వర్థి పెళ్ళికి వడ్డి దండుగ—"

"అయ్యగారైనా, యీనాడు తిరిగి వచ్చేరా? వారి చిత్తం! వీరంత వారు కారా - తలకో బుద్ధి, తలో దేవుడు..."

వారి కుమారులు...—

"వీరంతటి ఘనులే! ఎన్నడూ యింటి పట్టున ఉండడు – ఈ చాయలకేరాడు."

"అదేం?"

"అయ్యా పెంపకం? – వక్తి తిమ్మడు!"

"వాడి ఊసు మనకేల గాని, అయ్యా దర్శనానికి వచ్చారా – దూరాభారంనించా? అలా నిలుచునే ఉన్నా వేమయ్యా, అన్నమయ్య కూర్చుని సంకీర్తనం చేసుకునే చోట – పాదం తాకించావేమయ్యా! కూర్చో! లోన గోపాలుడికి ఆరగింపుచేసి, ఆపాలు మీకిచ్చేను ఆరగింతురు గాని...మన పుణ్యముః బాగుండి, అమ్మగారు తిరిగి వస్తిరా సరి – లేదా యీ ప్రొద్దు కింతే! అదేమయ్యా కూర్చోమంటిని కాదా, కూర్చోవేమి? నీకేం సింహాసనం కావాలా? కూచో!"

"నాయనా! తెలియక అంటున్నావు. వారు రాయల వారు!" అన్నది గోవు.

"రాయల వారనఁగా?—"

"విద్యానగర ప్రభువులు! వీరవిక్రమావతార శ్రీ కృష్ణ రాజేంద్రులు."

"ఆఁ! ఆ మారాజులా మీరు? నిజంగా చేయెత్తి మొక్కాలి! స్వర్గంలోఉన్న రంభాది గణానికి సోమయాజి మూకను తప్పించి, కరుకు తురకలను కట్టిపెట్టిన ధర్మ తండ్రివి ప్రభువు వైనందుకు ప్రజలందరి పాపమూ, పాప మని నీవే చేస్తున్న పుణ్యజనుడివి!"

"అబ్బాయీ!" అన్నాడు అప్పాజీ.

3

"పూర్వజన్మ సుకృతంవలె యెన్నడూ వెన్నంటి ఉండి, వీరినింత వారినిచేసిన తిమ్మన్నగారు తమరేకదూ! మీకో మ్రొక్కు మ్రొక్కాలి. దేశంలో ప్రజలను తురకల కన్న కరుకువారినిగా తీర్చి దిద్ది, యెదిరి చేలు కోయించి కుప్పలు వేయిస్తున్న శాంతమూర్తులు! శత్రు రుధిరంతో సంధ్యావందనం చేసే శ్రోత్రియులు...."

రాయలవారు హుంకరించినారు. "చిన్నవాడి సిగ ఒడిసి పట్ట పోయినారు. తిమ్మరుసు రాయలవారిని సందిట పట్టుకుని మందలించినాడు. చిరంజీవి! అయ్యగారి సేవ కుడూ మనకు పూజనీయుడే!" అన్నాడు.

అంతలో వచ్చారు తిమ్మక్కగారు. అతిథులను పోల్చుకున్నారు. ఆదరించినారు.

"చిన్నవాడేమి చిలిపితనానికి పోయినాడో - మీరు మన్నించవలె! తిమ్మన్న బాబూ! వీడు మా చిన్నవాడు. యెన్నడూ తను దర్శనం చేయలేదు. వీనిమాటలకు ఏమను కున్నారో - మన్నించండి. దీవించండి!"

తిమ్మన్నగారు ఆశ్చర్యపడినాగు.

"అమ్మా! మీ పెద్దపిల్లవాడు..."

తిమ్మక్క కొడుకు వంక చూసింది. ఆ కొంటెతనం అర్థం చేసుకుంది. ఓహో అనుకుంది.

గుడిలో ఉన్నాడు కాదూ, బాబూ! వాడు మా పెద్ద పిల్లవాడు కాదూ! మీకు తెలియనే తెలియదా?"

"అమ్మా! వారు మీ దైవం కాదా?"

"నా దైవం మువ్వగోపాలుడు నాయనా! వీడు మా బిడ్డ!"

"ఏదో యింతకాలమూ ఆ వరుసనే గడుపుకుంటూ వస్తున్నాము. మహారాజులు దయచేసినారని వారికి వర్తమానం చేయనా?"

"వద్దమ్మా వారి దర్శనానికి మేమే పోయేము!"

రాయలవారు తిమ్మక్కకు మోకరిలి మ్రొక్కినారు. ఆ మ్రొక్కు గోపాలార్పణం.

చిన్నవాడు, ఆగంతుకులను అయ్యవారివద్దకి తోడుకొని పోయినాడు.

అన్నమయ్య రాయలవారిని కనులతో పలుకరించి తిమ్మన్నగారితో సల్లాపము చేసినారు.

తాము రాజధానికి దయచేయవలెనని మనవి చేసినా డురాయలు. "రాలేను" అన్నాడు అన్నమయ్య.

"కృష్ణరాయా! ఇక్కడ కామాటం ఎక్కువ. వీడు నన్ను వదిలి వుండడు. గుడి విడిచిరాడు. నేనూ రాలేను." అన్నాడు. నేను మీతో బాటే ఉండిపోతాను అన్నాడు.

రాయలు ఆ నిశ్చయంతోనే వచ్చాడు తాను.

అప్పాజీ కలవరపడి కలుగజేసుకున్నాడు. రాయలు తన మనసు మారదన్నాడు. యీ రాజ్యం శాశ్వతమా?

తనకు విరక్తి పుట్టింది. ధర్మదేవతకు తానొక్కడే రక్షకుడా,—

అన్నమయ్య చిరునవ్వు నవ్వాడు. నాయనా నీకు రక్తీ లేదు, విరక్తీ లేదూ. పుట్టుకతో వచ్చిన ఆసక్తి.

"రాజ్యభారము త్యజించి రాలేదు. మహారాజువలెనే వచ్చావు. ఆ ఠీవినే నన్ను నీవెంట తోడుకొని పోదలచావు. వీరుడివిగా పుట్టి భక్తుడివిగా బ్రతకలేవు. విరాగివై కాలం వెళ్ళబుచ్చలేవు ఉన్నతావునే అంత వైభవాలలోనూ కాని, నీ అవతార సమాప్తి కాదు. యిది ఆలయంలోవాని ఆదేశం.

"నా తులసిమాల నీకిచ్చేను. నేను వెంటవచ్చినట్లే."

నీ మూర్తులు ఆలయంలో చిరస్థాయిగా నిలిపేందుకు కోనేటిరాయడి ముగుదల అయినది. నీవిక్కడ వున్నట్లే. అదే నీకు దక్కే సుకృతం.

మనం యెందుకు పుట్టామో, యెలా అంతరించామో అది మనచేతలేదు నాయనా! వాడికి యెరుక.

"పోయి రావయ్యా! అనడమే యిది మాటవరుసకే కాని మరల రాలేవు. ఆ ప్రాప్తము నీకు లేదులే

"నీకిక ఆంధ్రనాయకుడు చేరువ వారిని, వీరికి మారుగా సేవించుకో. నిలయము రణరంగమే అయినా, అంతరంగంలో కొంత శాంతి.

అన్నట్టు యీ నడుమ కావ్య వినోదివైనావట. అదీ ఒకతీరు ఉద్రేకమే. నీకు వన్నెనైనదే ఆ వ్యాసాంగమే లగిం

చుకో. వీర విహారంగా కవితలల్లు కాలక్షేపమయేను. చేసిన సేత గణన కెక్కేను.

రాయలూ రక్తపాతమైనది కాని నీవు సాధించినది లేదు. విద్యానగరము కలకాల ముండునది కాదు. నీ పేరున ఒక్క కావ్యము మిగిలినా నీ జన్మకు సుకృతము. సందె గోవిందా యిక సాగిపో"

రాయలవారు తిరిగి రాజధానికి విజయంచేస్తూ చిన్నవాడివద్ద సెలవందుకున్నారు. "చిన్నవాడా నీ దీవెనమాకు దయచేయ"మని వేడుకున్నారు. చిన్నవాడు అన్నమయ్య చేసుకున్న పుణ్యంవలె నిండుగా అన్నమయ్య చూపువలె చల్లగా స్వామిసన్నిధిలో సామఘోషవలె ఉద్గీథంగా యిలా పలికినాడు నన్నడిగి పుట్టలేదు. నాచేత పెరగలేదు.

నా దీవెన నీకు ఆపోదులే, గుడిలో పడిగాపులుగా, ఆ రాతి నీతివాని, ఎదురుగా, కంచుపోతగా ఖంగీలుమని కుదురుగా ఉండమన్నాడుగా అన్నమయ్య. అదే నీకు దీవెనైతే మరెవరు పలికినా శాపమౌతుంది. నీకు పరివారంగా కొంతపాపజలం ఉండనేవుంది. దానికితోడు నీవు నరికిన తురకల యిల్లాళ్ళ గోడు నీకు మనుచులు నెత్తించేనులే. వారే తాతకట్టిన సౌధం కూలద్రోసి, మూటకట్టిన ముల్లె దోచుకునేరులే. అది నీ వ్రాత.

మారాజా నీ శిథిల ఘనతకుజీర్ణవైభవానికి శాశ్వత రక్ష! అందుకు సాక్షి తుంగభద్ర. కెంపుడిగిన నిర్మల వాహిని, ఎన్నడైన గిరి కందరాల నీపేరు మార్మ్రోగించేనులే అదే నీకొక్క తులసిపూస: యిదే నీ గీత:"